## దైవ త్రిత్వములో హెచ్చుతగ్గు స్థాయిలున్నాయా? స్త్రీ పురుషులలో కూడానా?

**లేదు. ఎంతమాత్రము లేదు!** త్రిత్వములోని తండ్రి కుమార పరిశుద్ధాత్మ, అధికారమందును శక్తియందును స్వచిత్తమందును సంపూర్ణ ఐక్యతను కలిగివున్నారు. దైవత్వములోని త్రిత్వములో ఎట్టి శ్రేణులు లేవు. గుణలక్షణాలలోను కార్యకలాపాలలోను దైవత్రిత్వము పరస్పర సంబంధమును కలిగివున్నది. (యోహాను 14:16, 23, 26 చూడండి).

Key Term

***perichoresis***

"నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు వుండుటకై
ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియైన ఆత్మను మీకనుగ్రహించును ...
ఒకడు నన్ను ప్రేమించినయెడల నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును,
మేము వానియొద్దకు వచ్చి వానివద్ద నివాసము చేతుము .... ఆదరణకర్త, అనగా తండ్రి
నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన
సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును"

### ఆధునికా కాలంలో మరలా ఉద్భవించిన ఏరియన్ భిన్నమతం

క్రీ.శ. 4వ శతాబ్ధములో ఐగుప్తునందలి అలెక్సాండ్రియాకు చెందిన ఏరియస్ అనే యాజకుడు 'తండ్రియైన దేవుడు కుమారుడైన యేసును సృష్టించాడు' అనే భిన్నమైన బోధను ప్రారంభించాడు. "యేసు ఒకప్పుడు లేడు" అని ప్రకటించాడు. ఈ సిద్దాంతమునుబట్టి క్రైస్తవ విశ్వాసము కలుషితము కాకుండునట్లు నైసియా కౌన్సిల్ (క్రీ.శ. 325)లో కాన్‌స్టాంటినోపెల్ (క్రీ.శ. 381)లో త్రిత్వ సిద్ధాంతమును గూర్చి స్పష్టత కొరకు సంఘ సమావేశాలు ఏర్పాటుచేయబడ్డాయి.★ నేటికిని కొద్దిమంది వేదాంతపరమైన సువార్తికులు, నాయకులు కూడా ఏరియస్ విశ్వాస సిద్దాంతములోనికి కొంతవరకు అనుసరించే వారుగా వున్నారు. యేసు నిత్యుడనే సత్యాన్ని వారు నమ్ముచున్నప్పటికి, అధికారములో మాత్రము తండ్రికి కుమారునికి మధ్య స్థాయిలున్నాయని చెప్తారు. తండ్రి ఆజ్ఞాపిస్తే కుమారుడు లోబడ్తాడు అని అంటారు. తండ్రి ఆధిపత్యమునకు సంబంధించిన ఈ అభిప్రాయము ఏరియస్ ఉద్దేశాన్ని బలపరిచేదిగా వున్నది. యేసు శరీరధారిగా వచ్చుట వలన ఆయన శక్తికి పరిమితి కట్టిన వీరు, నిత్య త్రిత్వమును గూర్చి మరలా గుర్తించవలసినవారై యున్నారు. త్రిత్వములో గ్రహింపులేని

ఈ వేదాంత పరిస్తితి స్త్రీ పురుషుల సమాంతర విషయములో కూడా స్థాయిలను (ఒక్కడే కాని వ్యత్యాసం) ఏర్పరిచేదిగా వున్నది.

## పెరికోరిసిస్ = చుట్టు తిరుగుట లేక పరస్పర నివాసము

**ఈ తమాషా పదానికి అర్థమేమిటి?**

ఏరియన్ భిన్నమైన బోధను జయించి త్రిత్వాన్ని ఋజువుచేయుటకై ప్రారంభ సంఘము ఈ పెరికోరి సిస్ పదాన్ని వుపయోగించింది. (పెరి=చట్టూ, కొరిసిస్=తిరుగుట, మరియు పరస్పర నివాసము) పెరికోరిసిఀ అనే ఈ పదానికి "త్రిత్వములో ఏ వ్యక్తి కూడా తన సొంతగా మరోవ్యక్తికి తెలియకుండా పనిచేయడు" అని అర్థము. కుమారుడు పనిచేస్తే, తండ్రి పరిశుద్ధాత్మ కూడా పనిచేసినట్లే. తండ్రి పని చేస్తే, యేసు మరియు పరిశుద్ధాత్మకూడా పనిచేసినవారవుతారు. పరిశుద్ధాత్మ పనిచేస్తే, తండ్రి మరియు క్రీస్తు కూడా పనిచేసినట్లే అవుతుంది. "మీరు నన్ను చూస్తే తండ్రిని చూసినట్లే" అని యేసు చెప్పాడు. యేసు పెంతెకొస్తు సమయంలో వచ్చే పరశుద్ధాత్మ విశ్వాసులలో నివసిస్తాడని తెలియ చేసాడు. అదే సమయములో తండ్రియు నేనును వచ్చి 'మేము వానియొద్ద నివాసము చేస్తాము'అని చెప్పాడు. పరలోకసంబంధమైన ప్రతి పనిలో అది సృష్టికార్యమైనా సిలువ కార్యమైనా పెంతెకొస్తు కార్యమైనా అందులో త్రిత్వములో వున్న ముగ్గురు వ్యక్తుల పాత్ర ఇమిడి వున్నది.

పెరికోరిసిస్‌లో వున్న మరో అర్ధమేమనగా, త్రిత్వములోని ఒక వ్యక్తిలో మనకు కనిపించే వైఖరి, గుణలక్షణాలు మిగతా ఇద్దరిలో కూడా అవే వుంటాయనేది తెలియచేస్తున్నది. కాబట్టి యేసు ఎలా ప్రేమిస్తాడో, క్షమిస్తాడో, స్వస్థపరుస్తాడో అవే తండ్రిలోను పరిశుద్ధాత్మలోను కనిపిస్తాయి. ఆ ప్రకారమే యేసు ఎలా తగ్గించుకున్నాడో, సమర్పించుకున్నాడో, విధేయత చూపించాడో అవే తండ్రిలోను పరిశుద్ధాత్మలోను కూడా వున్నాయి.

**ముగింపు**

తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ నిత్యులైయుండి సమాంతర అధికారముగలవారుగా వున్నారు, వారిలో ఎక్కడా హెచ్చు-తగ్గుల తారతమ్యాలు లేవు. నిత్యుడైన దేవుడు ఎల్లప్పుడు ఒకే రీతిగా ఉండువాడు, ఆయనలో శ్రేణులనేవి లేవు. ఆ రీతిగానే స్త్రీ పురుషులిరువురు కూడా సమాంతరశ్రేణిలో వున్నారు!

**★త్రిత్వమనేది ప్రారంభ సంఘానికి ముఖ్యమైన మూలరాయి**

**నైసియా - కాన్‌స్టాంటినోపెల్** - “అద్వితీయుడైన తండ్రి అన్ని తరాలకు ముందున్నవాడు... ఆయన ఉత్తముడు.....ఆయనయందే సంపూర్ణ సారము కలదు”

**ఆతనేసియన్** “త్రిత్వమందు ముందు వెనుక...తక్కువ ఎక్కువ బేధములు లేవు”

మరింత సమాచారము కొరకు - ‘కప్పడోసియన్ ఫాదర్స్’ ను పరిశీలించండి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?